క్లుప్తంగా

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా తిరుమల్‌రెడ్డి



జనగామ: బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా గూడెల్లి తిరుపతిరెడ్డి నియామకమయ్యారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఉత్తర్వులు వెలువరించింది. కాగా, తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తామన్నారు. నియామకానికి సహకరించిన పార్టీలోని ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.

కార్యదర్శిగా వినయ్



చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన చీమల వినయ్‌యాదవ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవ వెంకటనర్సింహారెడ్డి ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నె శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు 'రైతు భరోసా'పై అవగాహన

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే రైతు భరోసా పథకంపై నేడు (సోమవారం) రైతులకు అవగాహన నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సూచనలు, సలహాలను తెలియజేయాలని అన్నారు. సమావేశానికి డీసీఓ రాజేందర్‌రెడ్డి, తదితర అధికారులు హాజరవుతున్నారని చెప్పారు. సీఈఓ కాశ బాలస్వామి, తదితరులు ఉన్నారు.

ఎంపీ 'చామల'ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



తరిగొప్పుల/ బచ్చన్నపేట: భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కొమురవెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోగా ఆయనను కలిసి శాలువాతో సన్మానించారు. ఎంపీని కలిసిన వారిలో నాయకులు వగలబోయిన యాదగిరి , నూకల బాల్‌రెడ్డి, సిరిగిరి దాసు, ఇంద్రారెడ్డి, ఎర్రవెల్లి పోషయ్య, కొయ్యడ రాజు, గొలుసుల రాజు, పోషిరెడ్డి, అంకం సత్తయ్య, దామెర లూకా , మాసపేట రవీందర్‌రెడ్డి, జంగిటి విధ్యానాథ్, నల్లనాగుల వెంకటాచారి, పిన్నింటి బాపురెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్, జ్యోతి భాస్కర్, అల్వాల ఎల్లయ్య, నాగయ్య, శ్రీనివాస్, నరేష్‌ఉన్నారు.

'మన్‌కీ బాత్' వీక్షించిన బీజేపీ నాయకులు



చిల్పూరు: ప్రధానిగా నరేంద్ర మోదీ మూడో సారి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆదివారం మొదటి సారి నిర్వహించిన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వంగాలపల్లిలో మండల కన్వీనర్ కోశాధికారి కాదుగాయ రమేష్ తదితరులు వీక్షించారు. నాయకులు బాల్నె శ్రీనివాస్‌గౌడ్, తోట శ్రీనివాస్, చీమల వినయ్, పాలబోయిన జోగులు, మారబోయిన రమేష్, కంకటి శివకృష్ణ, గుంజ రఘుపతి, యావగోని శ్రీను, జనగాం శ్రవణ్, దిలీప్, శాతబోయిన రఘుపతి ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

రఘునాథపల్లి: మండలంలోని మండలగూడెం వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ ఆదివారం తెలిపారు. మండలగూడెం గ్రామానికి చెందిన దాసరి కమలాకర్, ఉత్తెపు రాజులు ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్‌కు ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇరువురిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అధికారులపై అసంతృప్తి

- సమస్యలు పట్టించుకోవడంలేదని మండల సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేఖ

స్టేషన్‌ఘన్‌పూర్: మండల సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేధిలు తెలుపుతుండగా ప్రధాన శాఖల మండలస్థాయి అధికారులు సభకు గైర్హాజరు కావడంపై ఎంపీటీసీలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఘన్‌పూర్ మండల సర్వసభ్యసమావేశాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖగట్టయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఎక్సైజ్, ఐసీడీఎస్ శాఖల అధికారుల పనితీరుపై మండల సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ సీఐ, ఐసీడీఎస్ సీడీపీఓ మండలసభకు హాజరుకావడం లేదని, ప్రతీ మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంపై వారికి పట్టింపులేదని ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, పురమాని రజాక్‌యాదవ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ కేంద్రంలో, గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి బెల్టుషాపులకు పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్‌శాఖ నివేదికను ఘన్‌పూర్ ఏఈ చంద్రమోహన్ తెలుపుతుండగా ఇటీవల పాంనూర్ విద్యుత్ ప్రమాదంలో కూలీ మృతిచెందడానికి కారకులు ఎవరని, ఎల్‌సీ ఎందుకు తీసుకోలేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఇరిగేషన్ నివేదికను ఏఈ యాసర్ తెలుపుతుండగా స్థానిక రిజర్వాయర్ కట్టపై ముళ్ళ చెట్లు ఏపుగా పెరిగాయని, వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. కాగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మండలసభకు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు గైర్హాజరుకావడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ఘన్‌పూర్ ప్రత్యేక అధికారి అయిన ఆర్‌డీఓ, ఎంపీడీఓ, తహసీల్దార్‌తో పాటు పలుశాఖల మండలస్థాయి అధికారులు రాకపోవడంతో సభ తూతూమంత్రంగా మొక్కుబడిగా సాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టింపు లేకపోవడంతో పాటు ఎంపీటీసీలకు ఇదే చివరిమండల సభ కావడంతో సభ చప్పగా సాగింది.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి: ఎంపీపీ

ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చే సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతగా పనిచేయాలని ఎంపీపీ కందుల రేఖగట్టయ్య అన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గత ఐదేళ్లుగా సహకరించిన అధికారులకు, తోటి ఎంపీటీసీలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఎంపీఓ సుధీర్‌కుమార్, డీటీ విజయ్‌కుమార్, ఏఓ చంద్రన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: లక్ష్మక్కపల్లి గ్రామంలోని సమస్యలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. ఆదివారం గ్రామంలో ప్రధాన సమస్యలను పరిశీలించిన అనంతరం స్థానిక నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైయినేజీ సమస్య, చేతిపంపుల మరమ్మతు, విద్యుత్ స్తంభాల పునురుద్దరణ, సీసీ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలను ఎమ్మెల్యే, ఇన్‌చార్జీల దృష్టికి తీసుకెళ్లి గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్య, రవిందర్, జగన్మోహన్‌రెడ్డి, ఖలీం, శ్రీనివాస్, అంజయ్య, శ్రీనివాస్, పర్శరాములు, యాదగిరి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ భూమిలో విత్తనాలు విత్తుకున్న రైతులు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలో ఆక్రమణకు గురైన సీలింగ్ భూమిలో బాధిత రైతులు ఆదివారం పత్తివిత్తనాలను విత్తుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మోతె రజనీకాంత్, చేరాలు, పోషయ్య, సాయవ్వ, కనుకవ్వ మాట్లాడుతూ 1990 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబరు 63, 64లో 40 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి ఎకరం చొప్పున పట్టాలు చేసి ఇచ్చిందని తెలిపారు. అందులో వర్షాలు పడినపుడు పంటలు వేసుకునేవారమని, తదుపరి వర్షాలు లేక పొట్టకూటి కోసం వలసలు వెళ్లినట్లు తెలిపారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన కొందరు నాయకులు తమ సంతకాలను ఫోర్జరీ చేసి ఇతరులకు అమ్ముకున్నారని, ఇది తెలియక వర్షాలు మొదలు కాగానే తమ భూముల వద్దకు వెళ్లగా కొనుగోలు చేసినవారు తమను అడ్డుకుని కాగితాలు చూపిస్తే వారిని నిలదీయగా తమ పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి పట్టాలు మార్చినట్లు గుర్తించామని చెప్పారు. తమకు న్యాయం చేయాలని సంబంధిత అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇచ్చినందున ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ



పత్తి విత్తనాలు విత్తుకుంటున్న రైతులు

కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ చూపి ఆర్డీఓ వెంకన్నకు పట్టాలు ఉండి భూమి లేని వారికి న్యాయం జరిగేలా చూడాలంటూ ఆదేశించినట్లు పేర్కొన్నారు. దీంతో ఇటీవల వర్షాలు పడడంతో తమతమ భూముల్లో పత్తి విత్తనాలను విత్తుకున్నట్లు తెలిపారు. తమకు న్యాయం జరిగేలా చూసిన ఎంపీ, ఎమ్మెల్యే, ఆర్డీఓ, తహసీల్దార్ సరస్వతి, నాయకులు రంగు రమేష్, మాలోత్ రాజు, పాలబోయిన నరేష్, ఆసరి రాజయ్యలకు బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

దేవరుప్పుల: మండలంలోని చిన్నమడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1998–99 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సమావేశమై ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. తమ చిన్న నాటి మిత్రులను కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగ క్షేమాలు తెలుసుకుని సంతోషంగా గడిపారు. అలాగే విద్యాబుద్దులు నేర్పిన గురువులు చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, వీరనర్సయ్య, కమలాకర్, రాములును ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అదే విధంగా పాఠశాలకు రెండు బీరువాలను బహూకరించారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

సాగు భూమికి 'రైతుభరోసా' ఇవ్వాలి

దేవరుప్పుల: ప్రతి ఎకర వ్యవసాయ సాగు భూమికి రైతుభరోసా అందజేయాలని మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుబంధు అమలు తీరుపై సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాగు చేసిన ప్రతి భూమికి రైతు భరోసా ఫథకం అందజేయాలని రైతులు కోరారు. అనంతరం మహాజన సభ నిర్వహించి సంఘ కార్యాకలాపాలపై సమీక్షించారు. సమావేశంలో సహకార సంఘం జిల్లా అధికారి రాజేందర్‌రెడ్డి, ఆడిటర్ మురళి రమణ, అసిస్టెంట్



రైతుల నుంచి సలహాలు తీసుకుంటున్న అధికారులు

రిజిస్ట్రార్ ముజవలీ, పీఏసీఎస్ సీఈఓ కృష్ణమూర్తి, పాలకమండలి సభ్యులు, రైతుల పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

జనగామ రూరల్: ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలో పాన్ షాపుల్లో సీఐ రఘు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పాన్‌షాప్‌లో విక్రయిస్తున్న గుట్కా ప్యాకెట్లును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఎస్సై సృజన్, పీసీ సంజీవ, నారాయణ, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

హెచ్ఎంకు సన్మానం



జయప్రకాశ్‌ను సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లికి చెందిన మంగు జయప్రకాశ్ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల్లో భాగంగా హిమ్మత్‌నగర్ జెడ్పీఎస్ఎస్‌కు గెజిటెడ్ హెచ్ఎంగా పదోన్నతి పొందిన సందర్భంగా శివునిపల్లి మున్నూరుకాపు పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. జయప్రకాశ్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, నాయకులు తోట నారాయణ, తోట వెంకటేశ్వర్లు, తోట బిక్షపతి, తోట లక్ష్మీనారాయణ, వేముగంటి రాంప్రసాద్, వేముగంటి శ్రీనివాస్, వాసం శ్రీధర్, తోట భాస్కర్, తోట చంద్రయ్య, బ్యాంకు శ్రీధర్, సోమేశ్వర్, గాండ్ల మహేందర్, తోట రమేష్, పింగిలి రాహుల్, కొంతం దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీలకు..



జెడ్పీటీసీ అజయ్, ఎంపీపీ వరలక్ష్మి-నరేందర్ దంపతులను సత్కరిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన చిరరి మండల సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. మండల సభ ముగిశాక జూలై 4తో పదవీ కాలం ముగుస్తున్నందున ఎంపీపీ మేకల వరలక్ష్మి, జెడ్పీటీసీ బొల్లం అజయ్, ఎంపీటీసీలను మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, నీలం యువరాజు, పేర్ని రవి, పోకల శ్రీనివాస్, తోటకూరి రమేష్, గోపాల్‌తో పాటు పాల్గొన్నారు.

కవి సమ్మేళనంలో అంకాలకు..



సోమయ్యను సన్మానిస్తున్న కళావేదిక ప్రతినిధులు

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన తెలుగు అధ్యాపకులు, సామాజిక కవి, రచయిత అంకాల సోమయ్యకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్‌చే ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాన్ని అందించారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ శ్రీ కళావేదిక శాఖ ఆధ్వర్యంలో 136వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో సోమయ్య పలు విభాగాలపై కవితా గానం చేశారు. ఈ విషయమై ప్రతాప్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో తెలుగు భాషాభివృద్ధి కోసం అధ్యాపకులుగా వృత్తిలో రాణిస్తూ కవితాగానం ప్రవృత్తిగా చేసుకుని ప్రతిభ కనబర్చడంపై అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు.

పోలీసుల సేవలు వినియోగించుకోవాలి



దేవరుప్పుల: శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతున్న పోలీసుల సేవలను వినియోగించుకోవాలని పద్మశ్రీ పురస్కార గ్రహీత గడ్డం సమ్మయ్య సూచించారు. ఆదివారం రాత్రి మండలంలోని అప్పిరెడ్డిపల్లెలో స్థానిక ఎస్సై ఎస్ చెన్నకేశవు అధ్యక్షతన పోలీసులు జాగృతి కళాప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు, డయల్100, ఈవ్ టీజింగ్, సీసీ కెమెరాలు, షిటీమ్స్, గుట్కా, గంజాయి, డ్రగ్స్, మూఢ నమ్మకాలపై మ్యాజిక్‌షో, నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. నాగమణి, విలియమ్, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్‌రాజ్, చిరంజీవి పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'లను సద్వినియోగం చేసుకోవాలి



పిల్లల ఎత్తు, బరువులు నమోదు చేస్తున్న అంగన్‌వాడీలు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రీస్కూల్ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందించే అంగన్‌వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. మండలంలోని చంద్రుతండా అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణ ఆధ్వర్యంలో పిల్లల గ్రోత్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువులను చూసి తల్లులకు వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీఓ మాట్లాడుతూ పిల్లలు వయస్సుకు తగినట్లుగా ఎత్తు, బరువు ఉండాలని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దివ్య, అంగన్‌వాడీ టీచర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పోచమ్మ గుడి పునర్‌నిర్మాణ పనులు ప్రారంభం

జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని పాతూరి వద్ద ప్రాచీన ఆలయం పోచమ్మ గుడి పునర్‌నిర్మాణ పనులను అదివారం ప్రారంభించారు. ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పోచమ్మ గుడి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ చైర్మన్ మంచాల ఎల్లయ్య, కమిటీ గౌరవ అధ్యక్షుడు అన్నెబోయిన భిక్షపతి, కమిటీ సభ్యులు తాటికాయల యాకయ్య, జ్యోతి యాకయ్య, కన్న సోమశేఖర్, బజ్జూరి యుగేందర్, దాంశెట్టి సోమన్న, బైరి రవి, రంజిత్



గుడి పునర్‌నిర్మాణ పనుల ప్రారంభంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు

సింగ్, మొగిళిపాక నర్సింగం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన భజరంగ్‌దళ్ నాయకులు



మొక్కలు నాటుతున్న భజరంగ్‌దళ్ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని చెరువు కట్ట హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ గోనెల రమేష్, కోకన్వీనర్ గుర్రపు అరవింద్ మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సేవా సాప్తాహ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రస్తుతం రోజురోజుకు భూతాపం పెరుగుతుందని, వర్షాలు సమృద్ధిగా కురవడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్లను పెంచడమే సరైన మార్గమన్నారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా సురక్ష ప్రముఖ్ ఇనుగాల గణేష్‌రెడ్డి, నీల అనీల్, శ్రీకాంత్, సందీప్, సాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుజల్లులకే రహదారి ధ్వంసం

బచ్చన్నపేట: మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి వెళ్లే జాతీయ రహదారి ఇటీవల కురిసిన చిరుజల్లులకే ధ్వంసమైంది. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి సమీపంలో కల్వర్టు వద్ద రోడ్డు, కల్వర్టు వర్షానికి కుంగాయి. చిన్నపాటి వర్షాలకే రోడ్డు ఇలా అయితే భారీ వర్షాలు కురిస్తే ఏమవుతుందో అని వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. రోడ్డు పనులు జరుగుతుండగానే కల్వర్టు వద్ద మట్టి కొద్దిపాటి వర్షానికే కొట్టుకుపోయి రోడ్డు కుంగింది. అలాగే కల్వర్టు పక్కన వేసిన రైలింగ్ కూడా కొట్టుకుపోయి బీటీ రోడ్డు సైతం ధ్వసమైంది. రహదారి కుంగిన ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు



తమ్మడపల్లి గ్రామ సమీపంలో ధ్వంసమైన రోడ్డు

చేసి త్వరగా రోడ్డుకు మరమ్మతు చేసి నాణ్యతా ప్రమాణాలతో రహదారిని నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగులకు చెందిన కట్ల శ్రీనువాస్ అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా ఆపరేషన్ నిమిత్తం ఎంపీ కడియం కావ్య బాధిత కుటుంబానికి రూ.2.5 లక్షల ఎల్‌ఓసీని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నేలపోగుల మాజీ సర్పంచ్ దూసరి గణపతి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కవిత, ఎమ్మెల్యే శ్రీహరికిలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే సందర్శనలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరాములు

దేవరుప్పుల: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే గ్రామ సందర్శనలు చేపడుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని రామరాజుపల్లి, నీర్మాలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి ఆదేశానుసారం ప్రజాసమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో భూసమస్యలు, ఇల్లు, అంతర్గత రోడ్లు వంటి మౌలిక వసతులపై వినతులు వచ్చాయి. ప్రజాపాలన మినహా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పునూతుల పురుషోత్తం కృష్ణ, చింతల రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల సురేష్‌బాబు, నాగరాజు, గణేష్ రెడ్డిరాజుల రమేష్, పులిగిల్ల వెంకన్న, రామచంద్రునాయక్, దశరథ తదితరులు పాల్గొన్నారు.